తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, జనవరి 22, 2025 | సంపుటి-1 సంచిక-41 పేజీలు - 09
The Largest Readers Local Digital

## ట్యాంక్ వద్ద చెత్తాచెదారం తొలగింపు




గుమ్మడిదల గ్రామ పంచాయతీలోని బుడగ జంగాల ఇంటి పరిసర ప్రాంతాల్లో గల మినీ వాటర్ ట్యాంక్ వద్ద రోడ్డు మురికి కూపంగా మారిందని సిరి న్యూస్‌లో వచ్చిన కథనానికి గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ట్యాంకు వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు గ్రామపంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

- గుమ్మడిదల, సిరి న్యూస్




# చోరీ సొమ్ముపై వీడని మిస్టరీ!?

- విజయ డైరీ మేనేజర్ ఇంట్లో రూ.24 లక్షలు మాయం
- పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో అనుమానాలు
- తన ఇంట్లో పనిచేస్తున్న మైనర్ బాలుడే సూత్రధారి
- హాట్ టాపిక్‌గా మారిన మేనేజర్ వ్యవహారం

2



మెదక్ విజయ డైరీ మేనేజర్ ఇంట్లో రూ.24 లక్షల సొమ్ము చోరీకి గురైన విషయం జిల్లా కేంద్రంలో హాట్ టాపిక్‌గా మారింది. చోరీకి గురైన సొమ్మును తన ఇంట్లో పనిచేస్తున్న మైనర్ బాలుడే దొంగిలించాడని తెలిసినా ఇంతవరకు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. చోరీకి గురైంది తన సొంత డబ్బు అని మేనేజర్ చెబుతున్నా ఈ వ్యవహారంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. లోగుట్టు పెరమాళ్ళకు ఎరుక అన్న చందంగా చోరీ ఘటన అనేక అనుమానాలకు తావిస్తోంది.

- మెదక్ ప్రతినిధి, (సిరిన్యూస్)

## పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలి



- పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- దరఖాస్తులు సమర్పణకు చివరి తేదీ ఏమీ లేదు
- అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

3

## ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే యోచనలో ప్రభుత్వం

- ఆస్తులు అమ్ముకోవడానికే ఈ ప్రయత్నం
- కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దు
- అండగా బీఆర్ఎస్ ఉంటుంది
- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

3



# తొలిరోజు గందరగోళం!

- లబ్దిదారుల ఎంపికపై గ్రామ సభల్లో నిలదీతలు
- ఏకపక్ష వ్యవహారమని వాగ్వివాదాలు
- అర్హుల కంటే అనర్హులకే అందలం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు

లోపలి పేజీల్లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక గందరగోళానికి దారి తీస్తోంది. ఈనెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరసా పథకాలను అమలు చేయబోతుంది. ఇందుకోసం అధికారులు ఈనెల 16 నుండి 20 వరకు సర్వే నిర్వహించి అర్హులైన లబ్దిదారుల జాబితాను తయారు చేసింది. పారదర్శకంగా, నిజమైన లబ్దిదారులను గుర్తించి గ్రామసభల్లో వాటిని బహిర్గతం చేస్తామని అధికారులు చెప్పిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం నుండి ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభల్లో తొలిరోజే ఊహించని విధంగా వ్యతిరేకత ఎదురైంది. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో ఆయా మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో చాలా వరకు గ్రామాల్లో నిరసనలు వెల్లువెత్తాయి. నిజమైన లబ్దిదారులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అనునాయులకు పథకాలు లబ్ది పొందేలా జాబితా రూపొందించారని నిలదీశారు. ఇండ్లు ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డున్న వారికే కార్డులు అందజేస్తున్నారని ఆరోపించారు. పలుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ నేతలు అధికార పార్టీ వైఖరిని, అధికారులను తీరును దుమ్మెత్తిపోశారు. మరికొన్ని చోట్ల గ్రామసభలకు అనుకున్న స్పందన రాలేదు. మొత్తంగా తొలిరోజు గ్రామసభలు ఆరోపణలు, నిరసనలు, నిలదీతల మధ్య ప్రారంభం కావడంతో అధికారుల్లో ఆందోళన మొదలైందని తెలుస్తోంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# చోరీ సొమ్ముపై వీడని మిస్టరీ!?

- విజయ డైరీ మేనేజర్ ఇంట్లో రూ. 24 లక్షలు మాయం
- పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో అనుమానాలు
- తన ఇంట్లో పనిచేస్తున్న మైనర్ బాలుడే సూత్రధారి
- హాట్ టాపిక్‌గా మారిన మేనేజర్ వ్యవహారం




**మెదక్ ప్రతినిధి, జనవరి 21(సిరిన్యూస్)** : గత 15 రోజుల క్రితం మెదక్ విజయ డైరీలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న రజిత ఇంట్లోంచి ఏకంగా 24 లక్షల రూపాయలు దొంగిలించబడ్డాయన్న వాస్తవం తాజాగా బయటకొచ్చింది. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే ఇంతవరకు ఈ ఘటనపై మేనేజర్ రజిత పోలీసులకు ఫిర్యాదు చేయకపోగా తానే డబ్బు దొంగలించిన వ్యక్తి ఇంటి వద్దకు వెళ్లి పంచాయతీ చేసింది. డబ్బులు తీసిన వ్యక్తి ప్రసాద్ అనే ఒక మైనర్ బాలుడు. మైనర్ బాలుడిని పనిలో పెట్టుకోవడమే తప్పు, అందుకు తోడు ఇంటి పనులు కూడా చేయించుకునేవారని ఆరోపణ. ప్రసాద్ కూడా మేడం గారికి అత్యంత విశ్వసనీయంగా ఉంటూనే ఇంట్లో ఉన్న 24 లక్షల రూపాయలను అపహరించాడు. ఈ విషయం తల్లిదండ్రుల వద్ద మేనేజర్ రజిత చెప్పడంతో రెండు, మూడు రోజుల్లో డబ్బులు వాపస్ ఇస్తామని చెప్పినట్లు తెలిసింది. కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేరు. అయినా కూడా మేనేజర్ రజిత పోలీసులను ఆశ్రయించలేదు. ఈ విషయం అదే డైరీలో పనిచేస్తున్న ఇతర వ్యక్తులతో బయటకు పొక్కింది. దీంతో మీడియా విజయ డైరీ మేనేజర్ రజిత వివరణ కోరగా ముందుగా ఆమె నిరాకరించారు. తర్వాత మెల్లగా పొంతన లేని సమాధానాలు చెప్తూ దాటవేసే ప్రయత్నం చేశారు.



### అసలు ఏం జరుగుతోంది?

ప్రతిరోజు దాదాపు 5500 లీటర్ల పాలు విజయ డైరీకి వస్తాయి. వీటిలో రెండున్నర వేల లీటర్లు జిల్లాలోని రేగోడు మండల ఏరియాలో విక్రయానికి తరలిస్తారు. మిగతా పాలలో వెయ్యి నుండి 1300 లీటర్ల పాలను ప్యాకెట్లుగా మార్చి లోకల్ లో విక్రయిస్తారు. మిగిలిన పాలు కొందరు డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ప్రభుత్వ హాస్టల్లో సరఫరా చేస్తారు. మిగతా పాలను హైదరాబాద్ తరలిస్తామని మేనేజర్ స్వయంగా తెలిపారు. ఇక్కడే అవకతవకలకు ఆస్కారం ఉంది. సేకరించిన పాలకు, విక్రయించగా మిగిలిన పాలకు దాదాపు నాలుగైదు వందల లీటర్లు తేడా ఉంటుందని విశ్వసనీయ సమాచారం. ఈ తతంగం కేవలం డిస్ట్రిబ్యూటర్ల ద్వారానే నడిపిస్తారని పాల సేకరణ చేసేవారు చెబుతున్నారు. అంతేకాకుండా తాము తెచ్చిన పాల యొక్క ఫ్యాట్ నాణ్యత తక్కువ ఉందని మద్దతు ధర కూడా తక్కువ కట్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. విజయ డైరీలో ఈ లెక్కన రోజుకు దాదాపు 40 నుండి 50 వేల రూపాయల అవకతవకలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో మేనేజర్ రజిత ఇంట్లో 24 లక్షల రూపాయలు చోరీకి గురికావడంతో డైరీలో జరుగుతున్న అక్రమాలకు జీవం పోస్తుంది. రోజువారీగా వచ్చే లాభాల్లో సీనియర్ సిబ్బందితో పాటు ఉన్నతాధికారులకు కూడా వాటాలు ఉంటాయని పలువురు ఆరోపిస్తున్నారు. పోలీసులు, ఆదాయ పన్ను శాఖ అధికారులు రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతేగాని పోయిన 24 లక్షల డబ్బు గుట్టురట్టు అవుతుందని భావిస్తున్నారు.

### విజయ డైరీ మేనేజర్ రజిత వివరణ



**తన ఇంట్లో ఉన్న 24 లక్షల రూపాయలు చోరీ జరిగినది వాస్తవ మే... ఆ డబ్బు నా సొంత ప్రాపర్టీ. ఆ డబ్బుకు డైరీకి సంబంధం లేదు. డైరీలో పాల విషయంలో వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. తన వద్ద నుండి డబ్బులు దొంగలించిన వ్యక్తి పేరు ప్రసాద్. నేను ఇంకా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేదు. ప్రసాద్ తల్లిదండ్రులతో మాట్లాడాను. ప్రసాద్ తన ఇంట్లో నుంచి రూ. 24 లక్షల డబ్బులు దొంగిలించిన విషయం వాస్తవమేనని ఒప్పుకున్నారు. ఆ డబ్బులను తిరిగి ఇచ్చేస్తామన్నారు.**

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లను

# కచ్చితంగా అమలు చేయాలి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**సంగారెడ్డి, జనవరి 21 ( సిరి న్యూస్ ) :** సంగారెడ్డి జిల్లాలోని ఓడిఎఫ్ ఫ్యాక్టరీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిధిగా ,అతిధులుగా కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ రాంబాబు నాయక్ పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉద్యోగుల నుంచి ఏవైనా ఫిర్యాదుల వస్తే వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని ,రిజర్వేషన్ల అమలు పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను నియమించాలని , ఫ్యాక్టరీ యాజమాన్యానికి పలు సూచనలు చేశారు . ఫ్యాక్టరీ యాజమాన్యం, ఉద్యోగ సంఘాలు కలిసి సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు . ఫ్యాక్టరీలో ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాలు, రిజర్వేషన్ పాలసీలపై వివరాలు, సమస్యల పరిష్కారానికి తీసుకున్న ప్రత్యేక చర్యలు అడిగి తెలుసుకున్నారు . ఉద్యోగుల సంక్షేమం , హక్కుల పరిరక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేయడం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలను ప్రాధాన్యంగా పరిగణించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు , ఉద్యోగులు ప్రధానంగా ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు కాకపోవడం , పదోన్నతులలో జాప్యం, ఎస్ సి ,ఎస్ టి ల కేటాయించిన హక్కులు, అవకాశాలు పూర్తి స్థాయిలో అందడం లేదని, తక్షణ చర్యలు తీసుకోవాలని ,సమన్వయం లేకపోవడం వంటి సమస్యలను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యోగుల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు . చైర్మన్ బక్కి వెంకటయ్య , కమిషన్ సభ్యులు ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశం ఓడిఎఫ్ సీజీఎం ఎస్.ఎస్. ప్రసాద్, జీఎం హెచ్.ఆర్. విజయ దత్తు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు, ఓడిఫ్ ఫ్యాక్టరీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు పాల్గొన్నారు .



## ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

- మెదక్ జిల్లా ఏస్పీ డీ. ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి, జనవరి 21 (సిరి న్యూస్) :** సైబర్ నేరగాళ్ల పట్ల జిల్లా ప్రజల ప్రమాదంగా ఉండాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం నాడు సైబర్ నేరాలపై అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయ మాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది అన్నారు. ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరి కొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని అని అన్నారు. మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు Face book, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టా గ్రామ్, యూ ట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగ వద్దని సూచించారు. తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దని ఒకవేళ అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime. gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యలని తెలిపారు.

# పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలి

- పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- దరఖాస్తులు సమర్పణకు చివరి తేదీ ఏమీ లేదు
- ప్రజలు ఆందోళన చెందవద్దు
- అపోహాలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్



**సంగారెడ్డి, జనవరి 21 ( సిరి న్యూస్ )** పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయనీ, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్న వారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో మొదటి రోజు గ్రామ సభలు ప్రశాంతం గా జరిగాయని తెలిపారు. గ్రామ పంచాయతీలలో 182, మున్సిపల్ వార్డులలో 47, మొత్తం 229 సభలు ప్రశాంతంగా జరిగాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు దరఖాస్తులు అందించారని, ప్రతి ధరఖాస్తు ను స్వీకరించడం జరిగింది. దరఖాస్తులు పరిశీలిస్తూ విచారించి అర్హులైన ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, పి డి , డి.ఆర్. డి. ఓ. జ్యోతి, డి.ఏ.ఓ శివప్రసాద్, పి.డి. హౌసింగ్ చలపతి రావు, డి పి ఓ సాయిబాబా, డి సి ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ డి ఓ రవీంధర్బం రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సరస్వతి విగ్రహం ధ్వంసం

- గుర్తు తెలియని దుండగులు
- రోడ్డుపై విద్యార్థులతో బైటాయించి నిరసన కార్యక్రమం చేపట్టిన ఏబీవీపీ నాయకులు

**రామాయంపేట జనవరి 21 (సిరి న్యూస్) :** నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంగళ వారం రోజు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ పాఠశాల విద్యార్థులతో రోడ్డు పై బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు సరస్వతి దేవిని దేవతగా కొలిచి విద్యా ర్థులు చదువును కొనసాగిస్తున్న పాఠశాలలో ధ్వంసం చేయడం దారు ణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్య లు తీసుకొని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే యోచనలో ప్రభుత్వం

- ఆస్తులు అమ్ముకోవడానికే ఈ ప్రయత్నం
- కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దు
- అండగా బీఆర్ఎస్ ఉంటుంది
- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి, జనవరి 21 సిరి న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేయడంతో పాటు ఆర్టీసీ కార్మికులను కూడా రేవంత్ సర్కార్ మోసం చేస్తూ దొంగ చాటుగా ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తుందని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు అయన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ....ఒక ఆర్టీసీ బస్సు నడవడానికి ఆరుగురు సిబ్బంది అవసరమన్నారు. ప్రైవేట్ పారం చేయడం వల్ల సిబ్బంది ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఒక పక్క 3,350 పోస్ట్ లు ఇస్తున్నామని కేబినెట్ తీర్మానం చేసి సంబరాలు చేసుకోమని చెప్పి ప్రస్తుతం దొంగ చాటుగా ఐదారు డిపోలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లు ధ్వజమెత్తారు. ప్రైవేట్ వ్యక్తులకు డిపోలను అప్పజెప్పి రాబోయే కాలంలో ఆర్టీసీ ఆస్తులు మొత్తం అమ్ముకొనే యోచనలో ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు.ఇప్పటికే ప్రతి ఆటో కార్మికుల పొట్ట కొట్టిన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పొట్ట కూడా కొట్టబోతుందని ఆవేదన అన్నారు. దీనిని బీఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని, ఎల్లవేళలా ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# రసాబాసాగా ప్రజాపాలన గ్రామసభలు



**వెల్దుర్తి, జనవరి 21(సిరి న్యూస్):** వెల్దుర్తి మండల వ్యాప్తంగా మంగళవారం రోజు ప్రారంభం ఐనా ప్రజా పాలనా గ్రామ సభలు. కొన్ని చోట్ల గ్రామ సభ అని తెలిసిన జనాలు ఎక్కువ గా రాలేదు.మరికొన్నిచోట్ల గ్రామ సభకు వచ్చిన వారి పేర్లు రాకపోవడంతో గ్రామస్తుల అధికారులపై తిరగబడ్డారు. వివరాలకు వెళితే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేసే ఆరు గ్యారెంటీలలో భాగంగా మంగళవారం వెల్దుర్తి మండలం లోని హస్తాల్పూర్, కొప్పులపల్లి, చర్లపల్లి, యశ్వంతరావుపేట్, చెట్టుపల్లి, బండ పోసానిపల్లి, రామాయపల్లి, ఎద్దులపల్లి, గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. నాలుగు రకాల సంక్షేమ పథకాల మంజూరులో భాగంగా మండలంలోని చెట్టుపల్లి, బండపోసానుపల్లి, రామయ్య పల్లి, గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారులు నాలుగు రకాల పథకాల లబ్ధి దారుల పేర్లు చదవడంతో గ్రామంలో ఇం డ్లు ఉన్నవారికి మళ్లీ ఇండ్లు మరియు రేషన్ కార్డు కూడా ఉన్న వారికే వచ్చాయంటూ అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా మొత్తానికే భూమి లేని నిరుపేదలకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బండ పోసన్పల్లి గ్రామంలో రేషన్ కార్డులు నిరుపేదలకు రాలేవని ప్రజా పాలనలో 85 అప్లికేషన్లు పెడితే కేవలం 13 వచ్చాయంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు కూడా గుడిసె ఉన్న వాళ్లకు రాలేదని స్లాబు ఇల్లు ఉన్న వాళ్లకే మళ్లీ వచ్చాయంటూ గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా గ్రామంలో అధికారులు సర్వేను పకడ్బందీగా చేయలేరు అంటూ కొంతమంది గ్రామ యువకులు అధికారుల తీరుపై మండిపడ్డారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ లో వందల సంఖ్య లో రేషన్ కార్డు కొరకు సంవత్సరాకాలం నుండి దరఖాస్తు చేస్తే కేవలం పంచాయతి కి కొన్ని మాత్రం రావటం విడ్డురం అని గ్రామస్తులు మండిపడ్డారు. ముందు గానే వచ్చిన వారి పేర్లు తెలిసినందువలన వారు ఎవరు కూడా గ్రామసభకు రాలేరని అసలైన లబ్ధి దారులను గుర్తించడంలో అధికారులు విఫలం అయ్యారని గ్రామస్తులు మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి కృష్ణ ఏఎస్ఓ సందీప్ రెడ్డి రామయపల్లి పంచాయతీ సెక్రెటరీ బాలకృష్ణ, ఏవోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలను పాటించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి, జనవరి 21 సిరి న్యూస్:** ఈ నెల 23న ఐడిఓసి కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అందులో భాగంగానే రహదారి సురక్ష అభియాన్ శ్రద్ధ 2025 గోడ పత్రికను మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమము ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.అందులో భాగంగానే నేడు ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు 9వ తరగతి నుండి డిగ్రీ కాలేజ్ చదువుతున్న విద్యార్థులతో బైక్ ర్యాలీ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం, సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణాపై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములవ్వాలని కలెక్టర్ కోరారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ వెంకటస్వామి, విజయలక్ష్మి, శ్రీలేఖ, విజయలక్ష్మి, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

## మెదక్ ఆర్ డి ఓ రమాదేవి



**పెద్ద శంకరంపేట, జనవరి 21 (సిరి న్యూస్):** అర్హులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని మెదక్ ఆర్ డిఓ రమాదేవి అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆరేపల్లి, బూరుగుపల్లి, జముల నాయక్ తండ.. బద్దారం గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు. ఆరేపల్లి లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ గృహాలు, తదితర పథకాలకు సంబంధించి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో సభలు కాలయాపన సభలు



**సిద్దిపేట, జనవరి 21 (సిరి న్యూస్):** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సభలు, గ్రామసభలు, వార్డు సభలు అంటూ కాలయాపన చేసిన తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజా పాలన సభలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు ఇప్పటివరకు మంజూరు చేయకుండా.. పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ దరఖాస్తు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజా పాలన, వార్డు సభలలో వచ్చిన ప్రతి దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లకు గాని, రేషన్ కార్డులో గాని అనర్హులుగా గుర్తించిన వారిని ఎందుకు అనర్హుల్గా గుర్తించారు అనేది సభలో చెప్పాలన్నారు. అనర్హులను అర్హులుగా, అర్హులను అనర్హులుగా ప్రకటించారని, వీటిని మార్చకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మణిదీప్ రెడ్డి, పెర్క బాబు, సంతోష్ పలువురు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో గ్రామసభను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జనవరి 21 ( సిరి న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాల అమలులో భాగంగా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు అన్ని ప్రభుత్వ పథకాలను అందించడానికి గ్రామసభల ముఖ్య లక్షమని పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ మన్మోహన్ సింగ్, సిరిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ సర్పంచ్ భాగ్యవతి మంగారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జోగన్న గారి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కుమార్, గ్రామ అధ్యక్షుడు నిరూడి ఆంజనేయులు మరో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.మల్కాపూర్ గ్రామసభ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు-510 రైతు భరోసా రిజెక్ట్ అయినవి, 2007, కొత్త రేషన్ కార్డ్స 120 , రైతు ఆత్మీయ భరోసా 26.మంగళవారం కొత్తగా వచ్చిన దరఖాస్తులు కొత్త రేషన్ కార్డ్స 280, రైతు ఆత్మీయ భరోసా 30 ఇందిరమ్మ ఇల్లు 91 దర్యాప్తులు అందాయని సెక్రటరీ మన్మోహన్ సింగ్ తెలియజేశారు.

# నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ



**నారాయణఖేడ్ జనవరి 21 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను శాసనసభ్యులు పి.సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య స్వామి, రవికుమార్, సాయిలు, గణపతి, నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు, నరేందర్ సంజీవ్, సుభాష్ రాములు లక్ష్మణ్, అంజయ్య, రాజు, సాయిలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీలెవెల్ మార్కెటింగ్ ద్వారా సైబర్ వల




- అప్రమత్తతే ఆయుధం
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసిపి జి. శ్రీనివాస్

**సిద్దిపేట, జనవరి 21(సిరి న్యూస్):** గజ్వేల్, జగదేవపూర్, చేర్యాల్, మద్దూర్, సిద్దిపేట పట్టణం ఏరియాలో మీద మల్టీ లెవెల్ - మార్కెటింగ్ ద్వారా ఎక్కువ మొత్తంలో లాభాలు పొందావచ్చు అనే ఒక్క అసత్య ప్రచారం జరుగుతుంది. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ద్వారా Crypto కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ & హెల్త్, గృహ పరికరాలు వంటి వాటి పైన పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ మొత్తంలో లాభాలు గణించవచ్చు అనే ప్రచారం ద్వారా సైబర్ నేరగాళ్ళు ప్రజలని ఆకర్షిస్తున్నారు, ప్రజలు ఎవ్వరూ కూడా నమ్మవద్దు, మొదటగా సైబర్ నేరగాళ్ళు రకరకాల మయా మాటలతో ఆఫర్స్ పెట్టి ప్రజల నుండి సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని ప్రజల్ని నమ్మించి, మభ్యపెట్టి, మొదటగా ఇన్వెస్ట్మెంట్ పెట్టిన వారికి చిన్న మొత్తంలో లాభాలు ఇస్తూ, ఈ విధంగా వారిని ఆకర్షిస్తు, వారి ద్వారా ఎక్కువ అధిక రాబడులు, దినసరి ఆదాయం, కమిషనలు ఎక్కువ మొత్తంలో రావడానికి ఇంకా పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాలని వాళ్ళను మభ్యపెడ్తూ కొత్త కొత్త స్కీమ్ లతో బహిరంగ మార్కెట్లోకి వస్తున్నారు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలాంటి వాటిని నియంత్రిచలంటే వాట్సాప్, టెలిగ్రాం, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామం వంటి సోషల్ మీడియా లో వచ్చే అనుమానిత లింకులను, ఏపీకే ఫైల్స్, అప్లికేషన్స్ ఎవరు కూడా ఓపెన్ చేయడం కానీ,ఇన్‌స్టాల్ చేయడం చేయడం కానీ చేయవద్దని, ఇన్వెస్ట్మెంట్, క్రిప్టో కరెన్సీ , మల్టీ లెవెల్ మార్కెటింగ్ కి సంబంధించిన గ్రూపులయందు ఎవరు కూడా సభ్యత్వం కల్గి ఉండకుడదని, ఇలా చేయడం ద్వారా కొంత మేరకు సైబర్ క్రైమ్ కి గురికాకుండ నియంత్రిచగలం అని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసిపి జి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి




**సంగారెడ్డి, జనవరి 20 ( సిరి న్యూస్ ):** కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాకేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్ ఆశన్న గౌడ్ కార్యదర్శులు ఎస్ రమేష్ గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కల్లు గీత వృత్తి పై సుమారు 5 లక్షల కుటుంబాలుఆధారపడిజీవిస్తున్నాము.వృత్తిలో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బ్రతుకుతెరువుకోసంధైర్యంచేసివృత్తినికొనసాగిస్తున్నాము. 2024 అక్టోబర్ 18న రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాదులో జరిపి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 22 డిమాండ్స్ ను రూపొందించిప్రభుత్వానికిఅందజేశాము.కానీ ఏ ఒక్కటి పరిష్కారం కాలేదు. వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతోసేఫ్టీకిట్టునుప్రభుత్వంఇస్తుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు రాష్ట్రంలో 2 లక్షల 50 వేల మంది ఉంటే 10 వేల మందికి మాత్రమే పంపిణీ చేశారు. ఏడాది కాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయలు ఇప్పటివరకు బాధితులకు అందలేదు. యాదాద్రిభువనగిరిజిల్లాలోనినందనంలోగత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించింది. బిల్డింగ్, మిషనరీ నిర్మాణం పూర్తయింది కానీ ప్రభుత్వంపట్టించుకోకపోవడంతోనేడుపడావు పడిఉంది.50సంవత్సరాలునిండినగీతకార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న రెండు వేల పెన్షన్ ను చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించారు. వృత్తి పెన్షన్ ఎన్నికల హామీ ప్రకారం 4వేలకుపెంచాలి..నందనంలోని నీరా తాటి ఈత ఉత్పత్తుల ప్రాజెక్టును ప్రారంభించాలి.నెక్లెస్‌రోడ్డులోనినీరాకేఫ్‌నిటాడీకార్పొరేన్కు అప్పగించాలి.ఏజెన్సీఏరియాలోనిసొసైటీలను పునరుద్ధరించాలి.బెల్ట్‌షాపులనునిరోధించాలి. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్, సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, నాయకులు పవన్ గౌడ్ నారాయణ గౌడ్, మల్లేశంగౌడ్‌లచ్చగౌడ్,సుదర్శన్‌గౌడ్,తదితరులుపాల్గొన్నారు

## గిరిజన భూములు కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**సంగారెడ్డి, జనవరి 21 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమల తండా, రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామ గుడి తండా శివారులోని 80ఎకరాల బీలాదాకాల భూముల సర్వే నంబర్ 633,634,635, 636, 637, 638, 639,640,641, 642, 643, 644, లలో గిరిజనులు గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి వ్యవసాయం తాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు కొంత మంది గిరిజనులకు ప్రభుత్వం 1997లో ఫైనల్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేసింది కొంత వారికి వారసత్వంగా వచ్చిన పట్టా భూములు , పీటి భూములను సాగు చేస్తూ వారి తాత ముత్తాతల నుండి శిస్తు పన్నులను కడుతూ భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నరు. ఆ భూములను అన్యాయంగా ఆక్రమంగా విక్రమ్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి తమ పేరు మీద మార్చుకొని అపర్ణ,గ్రీన్ మార్క్, రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకొని, అట్టి భూములలో గిరిజనులకు రానివ్వకుండా గిరిజనులకు ఇబ్బంది పెట్టి భూముల జోలికొస్తే అన్యాయంగా ఆక్రమంగా రౌడీ షీటర్, 307 కేసులు నమోదు చేయించి గిరిజనులకు ఇబ్బందులు గురి చేస్తున్న అపర్ణ గ్రీన్ మార్క్ రియల్ ఎస్టేట్ కంపెనీల భూ ఆక్రమణలు అరాచకాల పై విచారణ చేపట్టి గిరిజనులకు ఇబ్బందుల గురి చేస్తున్న అపర్ణ,గ్రీన్ మార్క్, అరబిందో ఫార్మా యజమాన్యం విక్రమ్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, రెడ్డి నిత్యానంద రెడ్డి, కళ్యాణ్ రెడ్డి లపైఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఓడిఎఫ్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లకు వినతి పత్రం అందజేశారు . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యుల భూములపై విచారణ చేపట్టి సాగు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనులకు న్యాయం చేయాలని వెలిమల,కొండకల్ తండాకు ఎస్సీ, ఎస్టి కమిషన్ సందర్శించి వారి సమస్యను పరిష్కారం చేయాలని తెలియజెశారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ సంగం నాయకులు దినేష్‌నాయక్, రవి, గోపి నాయక్, అకేష్ నాయక్ చందర్, శంకర్ నాయక్, రాకేష్‌లు పాల్గొన్నారు

ఎస్సీ,ఎస్టీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన జయపాల్‌నాయక్



# 25లోపు దరఖాస్తు చేసుకోవాలి

గ్రామ సభలో పాల్గొన్న సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి




**సంగారెడ్డి, జనవరి 21 ( సిరి న్యూస్):** ప్రజా పాలనా గ్రామ సభలో మొదటి రోజులో భాగంగా సదశివాపేట మండలంలోని అరూర్ గ్రామంలో పాల్గొన్న సంగారెడ్డి ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, గ్రామస్తులతో మాట్లాడి అర్హులైన జాబితాలో ఇంకా ఎవరైనా రానివాళ్లు ఉంటే కచ్చితంగా 25లోపు అర్జీ పెట్టుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదశివాపేట తహసీల్దార్, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో గందరగోళం



**నర్సాపూర్ జనవరి 21 (సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీల అమలులో భాగంగా నాలుగు రోజులపాటు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, రేషన్ కార్డులు అందించాలని ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహించారు కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డుల లబ్ధి పొందిన ప్రజల పేర్లు చదువుతుండగా అక్కడక్కడ గందరగోళం నెలకొంది ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని అధికారులు ప్రజలకు చెప్పిన ఎవరు పట్టించుకోలేదు. నర్సాపూర్ మండలం తుల్జరాం పేట గ్రామంలో ప్రోటోకాల్ విషయం పై స్థానిక టిఆర్ఎస్ నాయకులు అదనపు కలెక్టర్ నగేష్ తో వాగ్వాదం చేశారు స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఫోటో ప్లెక్సీ పై లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మాడపూర్ లో గ్రామ సభ సజావుగా జరిగింది. డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ఎంపీడీవో మధులత ఏపీవో అంజిరెడ్డి పంచాయతీ సెక్రెటరీ రవి ఏఈఓ ,టిఏ మురళి, ఎఫ్ఏ వెంకటేశం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆశా వర్కర్లకు రెగ్యులర్ చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి



**సిద్దిపేట, జనవరి 21 సిరి న్యూస్ :** ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఎన్ సి ,బిపి టెస్టు టార్గెట్ పెట్టకూడదని, స్పూటం డబ్బాలను తేవాలని ఒత్తిడి చేయడం సరికాదని,రెండు సంవత్సరాల క్రితం లెప్రసి సర్వే చేసిన డబ్బులను ఇంతవరకు ఇవ్వకుండా ఆలస్యం చేయడం దుర్మార్గం అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఆశా కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆశాలు పది లక్షల మంది పని చేస్తున్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ, అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుజాత,మాలతి,శ్రీలత,భూలక్ష్మి,బాలమని,రేణుక,భాగ్య,కవిత,లక్ష్మీ,శోభ పాల్గొన్నారు


సిరి ప్రతినిధి: రాజకీయంగా అసమ్మతిని ఎదుర్కొన్నారా.

జితేందర్ గౌడ్: ఎదుర్కొన్నాను. అయినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పదవిని పూర్తి చేయడం జరుగుతుంది.

సిరి ప్రతినిధి: రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తారా.

జితేందర్ గౌడ్: ప్రస్తుతం అలాంటి ఆలోచన లేదు. పరిస్థితుల ప్రభావంతో చేయవలసి వస్తే అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం ఉంటుంది.





# మున్సిపల్ చైర్మన్ పదవి సంతృప్తినివ్వలేదు

- ప్రభుత్వం మారడంతో నేను అనుకున్న అభివృద్ధి పనులు చేయలేకపోయాను..
- సర్పంచ్‌గా, వైస్ ఎంపీపీగా గ్రామ, మండల అభివృద్ధికి కృషిచేశా..
- పార్టీ మారే, ఎన్నికల్లో పోటీచేసే ఆలోచన ప్రస్తుతానికి లేదు భవిష్యత్తులో ఎలా ఉంటుందో చెప్పలేను
- సిరి న్యూస్‌తో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్



**రామాయంపేట, జనవరి21 (సిరి న్యూస్):** విద్యార్థి దశలోనే ఎబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి అడుగు పెట్టాను. వార్డు మెంబర్‌గా, సర్పంచ్‌గా, వైస్ ఎంపీపీగా, మున్సిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించాను. ప్రజలకు సేవ చేశాను. మున్సిపల్ ఛైర్మన్‌గా మాత్రం సంతృప్తిగాకరంగా లేను. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడకముందు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేశాను. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనుల్లో మందగమనం ఏర్పడిందని 'సిరి ప్రతినిధి'తో రామాయంపేట మున్సిపల్ ఛైర్మన్ పలువిషయాలు పంచుకున్నారు.

**సిరి ప్రతినిధి: మీ రాజకీయ రంగ ప్రవేశం ఎప్పుడు, ఎలా జరిగింది.**

**జితేందర్ గౌడ్:** విద్యార్థి దశలోనే ఏబీవీపీలో చేరాను. నాటి నుంచి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటలలో పాల్గొన్నాను. 1985-86 ప్రాంతంలో ఏబీవీపీ జనరల్ సెక్రటరీగా, అధ్యక్షునిగా పనిచేశాను. 1994లో వార్డు మెంబర్ గెలిచారు.. ఆతర్వాత 2000సంవత్సరంలో సర్పంచ్‌గా గెలిచారు. 2017లో వైస్ ఎంపీపీగా పనిచేశాను. 2020లో రామాయంపేట మున్సిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నాను.

**సిరి ప్రతినిధి: మున్సిపల్ చైర్మన్ గా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చారా.**

**జితేందర్ గౌడ్:** ఇచ్చిన హామీలు కొన్ని నెరవేర్చలేక పోయాను. ప్రభుత్వం మారిన తర్వాత కొన్ని పనులు చేయ లేకపోయాను. ఈ విషయంలో సంతృప్తి లేదు. సర్పంచ్‌గా, వైస్ ఎంపీపీగా గ్రామ, మండల అభివృద్ధికి విశేష కృషి చేశాను. మున్సిపల్ ఛైర్మన్ గా అభివృద్ధి పనులు చేశాను. కానీ తాను అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయాను. అందుకు ప్రభుత్వం మారడం ఒక కారణం.

**సిరి ప్రతినిధి: ఐదేళ్లలో మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి చేశారు.**

**జితేందర్ గౌడ్:** అప్పటి ప్రభుత్వ సహాయంతో సిసి రోడ్ల నిర్మాణాలతో పాటు, రైతు వేదిక, స్మశాన వాటిక, వార్డులో వీధి దీపాలు, పలు కార్యాలయాల అభివృద్ధి, పట్టణ అభివృద్ధికి కోసం పనులు చేపట్టడం జరిగింది. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధిపనుల్లో మందగమనం ప్రారంభమైంది.

**సిరి ప్రతినిధి: మీరు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు వచ్చాయా. ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా?**

**జితేందర్ గౌడ్:** రాలేదు. టెండర్లకు కూడా నిధులు రాలేదు. చాలా బకాయిలు కోర్టుల్లో నిలిచిపోవడం జరిగింది.

**సిరి ప్రతినిధి: ఐదేళ్ల కాలంలో మీకు సంతృప్తి ఇచ్చిన అంశం.**

**జితేందర్ గౌడ్:** కరోనా సమయంలో చేసిన సేవ ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో చేసిన సేవ జీవితాంతం గుర్తుంటుంది. ఎంతోమందికి ఆర్థిక సహకారం అందించాను. కరోనా వల్ల కోల్పోయిన పేదలకు నిత్యావసర సరుకులు అందించి ఇబ్బందులు లేకుండా చేశాను. వైద్యపరమైన సహకారం అందించాను. కరోనా కాలంలో మున్సిపాలిటీ ప్రజల ఇబ్బందులు పడకుండా శాయశక్తులా కృషి చేశాను.

**సిరి ప్రతినిధి: పార్టీ మారే ఆలోచన ఉందా.** **జితేందర్ గౌడ్:** ప్రస్తుతానికి మారే ఆలోచన లేదు. భవిష్యత్తులో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు.



# గ్రామసభల్లో అధికారులపై తిరగబడ్డ నిరుపేదలు





- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సర్వే అంతా బోగస్ అని ఆందోళన చేపట్టిన స్థానికులు
- తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్ఐల హామీతో శాంతించిన ప్రజలు

**మనోహరాబాద్, జనవరి 21(సిరి న్యూస్)** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు రకాల సంక్షేమ పథకాల మంజూరులో స్థానిక అదికారులు చేపట్టిన సర్వేలలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అంతా బోగస్ అని పలు గ్రామాల ప్రజలు ఆందోళన చేపడుతూ అధికారులపై తిరగబడ్డారు. ఇది తెలుసుకున్న తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సై సుభాష్ గౌడ్ లు గ్రామానికి చేరుకొని ప్రజలకు నచ్చజెప్పి శాంతింప చేశారు. ఈ సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి పి.టి గ్రామంలో చోటుచేసుకుంది. ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరులో నిర్వహించిన సర్వేలో భాగంగా మంగళవారం మండలంలోని కోనాయిపల్లి పి.టి, కొండాపూర్, దండుపల్లి, ముప్పిరెడ్డిపల్లి, జీడిపల్లి, పరికి బండ, లింగారెడ్డిపేట, వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ తరుణంలో కోనాయిపల్లి పి. టి గ్రామంలో అధికారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పై లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఈ రెండు పథకాలలో నిజమైన అర్హులైన నిరుపేదల పేర్లు రాలేవని, ఇండ్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లిస్టు, తల్లిదండ్రులకు భూములు ఉన్న వారి కుమారులు, కోడండ్లు ఉపాధి హామీలో జాబ్ కార్డు కలిగి ఉన్నవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్టు లో పేరు వచ్చిందని, ఎలాంటి వ్యవసాయ భూములు లేకున్నా కూలీ పనులే చేసుకునే నిరుపేదల పేర్లు రాలేదని అధికారులపై తిరగబడ్డారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి సర్వే చేసిన అధికారులపై చర్యల కోసం ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్న తరుణంలో ఇది తెలుసుకున్న తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై లో గ్రామానికి చేరుకొని ప్రజలను శాంతింపజేశారు. మళ్లీ రిసర్వే నిర్వహించి నిజమైన నిరుపేద అర్హుల ను గుర్తించి లిస్టు తయారు చేస్తామని హామీ ఇవ్వడంతో నిరుపేదలు శాంతించారు.

అలాగే కొండాపూర్ గ్రామంలో సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సైతం ఉన్నవారి పేర్లను లిస్టులో పొందుపరిచారని అధికారులపై మండిపడ్డారు. దండుపల్లి గ్రామంలో దాదాపు 200 మందికిపైగ రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోగా కేవలం 12 మంది మాత్రమే మంజూరైనట్లు అధికారులు లిస్టులో పేర్లు చదవడంతో మిగతా లబ్ధిదారులు అధికారుల తీరుపై మండిపడ్డారు.

# విద్యార్థులు వచ్చేటట్లు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

**మనోహరాబాద్, జనవరి 21 (సిరి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అధిక సంఖ్యలో పేదలు, నిరుపేదలు, సామాన్యులేనని అందు కోసం ఇటు ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు, దాతలు శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివే విధంగా, పాఠశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చే విధంగా కృషి చేయాలని మెదక్ జిల్లా డీఈవో రాధా కిషన్ సూచించారు. మంగళవారం మండలంలోని కాల్ల కల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఇటీవల ఈ పాఠశాలలో పై చదువుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలల ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్షలలో అత్యధికంగా మార్కులు పొందిన విద్యార్థులకు దాతలు బ్యాడ్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ దాత లు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠ శాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అం దించి వారి అభ్యున్నతికి కృషి చేయా లని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోకి రావడానికి కృషి చేయాలని ఉపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, కాం ప్లెక్స్ హెచ్ఎం నర్సింగ్గం, పాఠశాల హెచ్ఎం శ్రావణిలతోపాటు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలో చేరిన అంగన్వాడీ టీచర్లు



**నారాయణఖేడ్ జనవరి 21 (సిరి న్యూస్):** అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో మంగళవారం నాడు ఏఐటీయూసీ లో అంగన్వాడీ టీచర్లు చేరడం జరిగింది. అంగన్వాడీ టీచర్ల సమస్యల పై ఏఐటియుసి పోరాటనికి సిద్ధంగా ఉందన్నారు. ఏఐటీయూసీలో చేరడాన్ని ఏఐటీయూసీ నాయకత్వం సాగ తీస్తుందన్నారు. ఈ చేరికల్లో అంగన్వాడి టీచర్లు నిర్మల, విద్యావతి, రేఖ, సంగీత, పుణ్యవతి, బసమ్మ, సమాధానం, గంగుబాయి, దత్తమ్మ, లలితా బాయ్, మూడు సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు చేరారు.

# పల్లెల్లో పండుగ వాతావరణం



**చేగుంట జనవరి 21సిరి న్యూస్:**మెదక్ జిల్లా చేగుంట మండలం ఉన్న ఇబ్రహీంపూర్, కరీంనగర్, గొల్లపల్లి, కసన్ పల్లి, పోతనషెట్ పల్లి, రాంపూర్, సోమ్లా తండా, ఉల్లి తిమ్మాయిపల్లి , వల్లభాపూర్, గ్రామాలలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు ,గ్రామ సభలో అర్హుల జాబితాలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తులు స్వీకరణ చేస్తామని అధికారులు ప్రకటించడంతో నగరాలు పట్టణాల్లో, నివసించే గ్రామ ప్రజలు గ్రామాల బాట పట్టారు. వివిధ ప్రాంతాల్లో నివసించే ప్రజలు గ్రామాలకు రావడంతో గ్రామంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం మొదలైంది. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జనసముద్రంగా మారాయి ఈ క్రమం లో కాంగ్రెస్ నాయకులు వారికి అండగా నిలిచి శ్రద్ధతో దరఖాస్తులు పెట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క పథకాన్ని నేరవేర్చుతూ వస్తుందని ప్రజలు అంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన వివాహం జరిగిన వారికి నూతన రేషన్ కార్డులు లేకపోవడంతో దరఖాస్తులు ప్రజలు ఉత్సాహంగా అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడ్డామని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాలను కూడా కోల్పోయాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా గ్రామసభలు



**కొల్చారం, జనవరి 21 సిరి న్యూస్:** కొల్చారం మండలం తుక్కాపూర్, వసురం తండా, వెంకటాపూర్ గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన గ్రామసభలు తూతూ మం త్రంగా కొనసాగాయి. కోనా పూర్ గ్రామంలో బీఆర్ఎస్ మం డల పార్టీ యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, తుక్కాపూర్ లో మెదక్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు ప్రజాపాలన ఇందిరమ్మ కమిటీల విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నప్రజా పాలన మాత్రం తూతూ మంత్రంగా కొన సాగిపోయింది. ఇంచార్జ్ ప్రత్యేక అధికారి శ్వేతవివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన 2023. ఉపాధి హామీలు ఎవరైతే 20 రోజులు పని చేసిన వారికి బెనిఫిట్ ఇస్తామని ప్రభుత్వం అంటుంది. ఈ విషయంలో. భూమిలేని నిరుపేద కుటుంబాలకు న్యాయం చేసేలా కోనాపూర్ గ్రామస్తుల తరఫున జిల్లా కలెక్టర్కు వినతిపత్రం, ప్రత్యేక అధికారి. శ్వేతా కుమారికి మెమొరాండం సమర్పించినట్లు తెలిపారు.

**సాగుకు యోగ్యంకాని భూములు 1360 ఎకరాలు**

**మనోహరాబాద్, జనవరి 21(సిరి న్యూస్)** : మనోహరాబాద్ మండలంలో 1360 ఎకరాలు సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపించామని మండల వ్యవసాయ శాఖ అధికారిని స్రవంతి తెలిపారు. ప్రస్తుతం మండలంలో 9643 ఎకరాల లో వ్యవసాయ సాగు చేపట్టారని ఆమె అన్నారు. 1360 ఎకరాలను పంటల సాగుకు యోగ్యంలేదని ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చామన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులుగా చంద్రం కృష్ణ గౌడ్



కౌడిపల్లి జనవరి 21 (సిరి న్యూస్)మెదక్ జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా చంద్రం కృష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు యేలికట్టే విజయ్ కుమార్ అధ్యక్షత న నిర్వహించగా అందులో మెదక్ జిల్లా అధ్యక్షుడిగా కౌడిపల్లి గ్రామానికి చెందిన చంద్రం కృష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తమకపైన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ,జిల్లా గౌడ సంఘం సభ్యులకు అందుబాటులో ఉండి సంఘం సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు .

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట, జనవరి 21 సిరి న్యూస్ :** అర్హత ఉన్న వారందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలం దర్గా గ్రామంలో, చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. గ్రామ సభల సందర్బంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నేటినుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితా ను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు, అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీఎస్ లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వడం జరుగుతుందని. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ యోగ్యం కానీ రాళ్లు రప్పలు ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల కింద పైన భూమి, రహదారులు, వెంచర్లు తదితర భూములకు రైతు భరోసా ఇవ్వడం కుదరదని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజా పాలన కార్యక్రమం, సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ/వార్డు సభల సమావేశానికి రానివారు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంత మంది సొంత ఇంటి జాగా లేని వారు,నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి లిస్టు తయారు చేయడం జరిగిందని ఆ లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మొత్తానికి ఇల్లు లేని వారు, పూరి గుడిసెలు, పెంకుటిన్లలో నిర్వహించే వారికి, వితంతువులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్ లకు, వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత క్రమంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కాబట్టి గ్రామ/వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ/పట్టణ సభలు, మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలు, కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీజీఆర్‌కు సన్మానం

**గుమ్మడిదల, జనవరి 21 సిరి న్యూస్ :** మండల కేంద్రమైన గుమ్మడిదలలో గ్రామీణ స్థాయిలోని క్రీడలను ప్రోత్సహించి విజయవంతంగా నిర్వహించినందుకు గాను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మండల కేంద్రమైన గుమ్మడిదల లోని ముదిరాజ్ సంఘం భవనంలో ఆయనను శాలువాతో సంఘ అధ్యక్షులు జిన్న నాగయ్య సన్మానించారు. చాలా రోజుల తర్వాత గ్రామంలో గ్రామీణ స్థాయిలోని క్రీడలను ప్రోత్సహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు ఇలాంటి మంచి కార్యక్రమాలను మరెన్నో చేపట్టాలని ఆయనను కోరారు అదేవిధంగా విద్యా వ్యవస్థలో కూడా తన వంతు సహాయం అందించి ప్రోత్సాహాలను అందించాలని సంఘం సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మొగులయ్య, మాజీ వార్డు సభ్యులు బండాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ ఉపాధ్యక్షులు ఆంజనేయులు కోశాధికారి విట్టల్ సభ్యులు బిక్షపతి శంకర్ ధనుంజయ్ సుధాకర్ అనిల్ యాదవ్ కిషన్ బండాల శంకర్, భాషయ్య, నారాయణ స్వామి, కుమార్ బండాల మల్లేశా తదితరులు పాల్గొన్నారు



# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా
- గ్రామ సభలకు రానివారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి, జనవరి 21 ( సిరి న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కంది మండలం, చెరియాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలలో రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు , పంచాయతీ రాజ్ అధికారులతో సంయుక్త సర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వేచేసాము .సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా క్రింద 12 వేలు ప్రతి ఏటా పెట్టుబడి సాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో సాగుకు యోగ్యం కానీ వ్యవసాయ భూముల వివరాలు జాబితా గ్రామసభలు తెలియజేయడం జరుగుతుందనితెలిపారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఉపాధి హామీ పథకంలో 23-2024 సంవత్సరంలో 20 రోజులు పని చేసిన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎంపిక చేయనునట్లు కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డుల కోసం గ్రామంలో వచ్చిన దరఖాస్తులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఆహారభద్రతా కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం జరుగుతుందన్నారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకోని వారు మున్సిపల్ కేంద్రాలు, మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ క్రాంతి వల్లూరు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ లక్ష్మి, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# సాంకేతికత గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి




- భవిష్యత్తు అంతా ఏఐ టెక్నాలజీదే
- వల్లూరి క్రాంతి, జిల్లా కలెక్టర్
- ఐఐటి హైదరాబాద్ లోని ఐఐటీ వీల్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్

**సంగారెడ్డి, జనవరి 21 ( సిరి న్యూస్ ):** దినదిన అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ ప్రాంత పేద ప్రజల బతుకులలో వెలుగులు తేవడానికి ఉపయోగపడాల్సిన అవసరం ఉందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ క్యాంపస్ లో ఐఐటి హైదరాబాద్ డీన్ బిఎస్ మూర్తి అధ్యక్షతన జరిగిన విల్స్ గ్లోబల్ ఫౌండేషన్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐఐటి హైదరాబాద్ ను ప్రాంతీయ అభివృద్ధి, సాంకేతిక పురోగతికి చేసిన సృజనాత్మక సహాయానికి కలెక్టర్ వల్లూరి క్రాంతి ప్రశంసలు తెలిపారు. "సాంకేతికత వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజల అవసరాలను తీర్చడం చాలా అవసరం అన్నారు. మారుమూల దూర ప్రాంత గ్రామాల్లో విద్యార్థుల కోసం వ్యక్తిగతీకృత విద్యా ప్రణాళికల నుండి గిరిజన సమాజాల కోసం అందుబాటులో ఉండే ఆరోగ్య పరిరక్షణ పరిష్కారాల వరకు, విస్తరించగల మరియు తక్కువ వ్యయంతో అమలు చేయగల పరిష్కారాలను రూపొందించడానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఒక మహిళా అధికారిణిగా, సమగ్ర సాంకేతికతను ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించును తున్నట్లు తెలిపారు. ఏఐ ప్రాముఖ్యతను ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం AI ఆధారిత సాధనాలు, పనిచేస్తున్న మహిళల భారం తగ్గించేందుకు స్మార్ట్ హోమ్ పరిష్కారాలు, అలాగే వ్యర్థాల నిర్వహణ మరియు పట్టణ ప్రణాళికలను మెరుగుపరచడానికి AI వ్యవస్థలు అవసరం ఉందన్నారు. ఐఐటి హైదరాబాద్, ఏఐ టెక్నాలజీ సమృద్ధిగా ఉన్న విద్యా వ్యవస్థ అని పరిశ్రమలు మరియు ప్రభుత్వ మద్దతుతో, స్థిరమైన మరియు సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే AI పరిష్కారాలను అభివృద్ధి చేయాలన్నారు. ఏఐ టెక్నాలజీ పరీక్ష మరియు విస్తరించే కేంద్రంగా ఐఐటి హైదరాబాద్ మారింది అన్నారు. మనమందరం కలసి పనిచేస్తే, అందరికీ తెలివైన మరియు ఉత్తమమైన భవిష్యత్తును నిర్మించవచ్చు అన్నారు.

సంగారెడ్డి పట్టణంలో ద్రవ వ్యర్థాల నిర్వహణకు మద్దతు అందిస్తున్న ఐఐటీ హైదరాబాద్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీల్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఇండియా సౌత్ చాప్టర్ చైర్ పర్సన్ డాక్టర్ రమా నాథ్ ఎస్ మనీ వీల్స్ ఫౌండేషన్ ద్వారా దిశ వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 2000 ఆరు సంవత్సరంలో డాక్టర్ అబ్దుల్ కలాం పాన్ ఐఐటి సమావేశంలో రైతు ప్రాంత వల్ల ప్రధాన సవాలను పరిష్కరించాలని చెప్పారని ఆ దృక్పతాన్ని ఆధారంగా చేసుకుని wheels గ్లోబల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఉపకులపతి బీజే రావు ప్రత్యేక ప్రసంగం చేశారు హైదరాబాద్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అందుతున్న సేవలు కీలక సమస్యలను పరిష్కరించే విధంగా ఐఐటి ఎకనాలజీ వినియోగ అంశాలను వివరించారు. వీల్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 20050 పైగా స్టార్ట్ అప్పులు 23 ఐఐటీ ల నుండి వచ్చినట్లు తెలిపారు సుమారు 200 మంది విద్యార్థులు అధ్యాపకులు 1000 మంది పెట్టుబడిదారులు మరియు 50 మంది ప్రముఖ వక్తలు పాల్గొన్నట్లు ఐఐటి బి.ఎస్. మూర్తి తెలిపారుఈ కార్యక్రమంలో సిఐఐ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ సంజీవ్ దేశ్ పాండే పాల్గొన్నారు.

PIWOT (PanIIT World of Technology) 2025 అనేది PanIIT యొక్క ప్రధాన కార్యక్రమం, ఇది IIT పూర్వ విద్యార్థులు, ఆవిష్కర్తలు మరియు ఆలోచనా నాయకుల గ్లోబల్ నెట్ వర్క్ ను ఒకచోట కలిపి, సాంకేతికత, సహకారం ద్వారా ప్రస్తుత ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో దోహదపడుతుంది. ఈ కార్యక్రమం 2025 జనవరి 17-19 మధ్య ముంబైలో నిర్వహించబడింది, ఇందులో 250కి పైగా స్టార్టప్ లు, 23 IIT ప్రాతినిధ్యాలు, 2,000 పాల్గొనేవారు, 1,000 పెట్టుబడిదారులు, 50మంది ప్రముఖ వక్తలు పాల్గొన్నారు.

# బొల్లారం అభివృద్ధికి అందుబాటులో ఉంటా



## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**ఐ డి ఏ బొల్లారం, సిరి న్యూస్, జనవరి 21:** జిన్నారం మండలం బొల్లారం మునిసిపల్ పరిధిలోని సుమారు 70 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడి మాట్లాడుతూ ఇంటింటికి రక్షిత మంచి నీరు అందిస్తున్న ఘనత తమదేనని అన్నారు.అభివృద్ధిలోభాగస్వాములు కావాలి తప్ప అభివృద్ధికి నిరోధకులు కారాదని హితవు పలి కారు. కాలుష్య జలాల నుండి శాశ్వత విముక్తి కలిగిందని, అభివృద్ధిలో బొల్లారంకి ఎక్కువ నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానన్నారు, ప్రతి గల్లీకి సీసీ రోడ్లు, యూజిడిలు, ఆహ్లాదం కోసం పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందని బొల్లారం చరిత్రలో ఒకే రోజు 70 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం తన అదృష్టం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయడమే తనకి తెలుసునని అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలకి నష్టం చేకూర్చిన వారమవుతామని వ్యాఖ్యా నించారు. బొల్లారం మునిసిపల్ పరిధిలో వివిధ వార్డులు 46కోట్ల 50లక్షలు రూపాయల అంచనా వేయడంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పలు కాలనీలలో పూర్తి అయి రోడ్లు ప్రారంభించారు. 26కోట్ల 50లక్షల రూ పాయలతో జలమండలి నిర్మించిన పంపు హౌస్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమములో మున్సిపల్ ఛైర్పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మంగతాయారు, HMWS జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, వార్డ్ కౌన్సిలర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఎం యల్ ఏ ని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు...బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్ర మాలలో భాగంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపణలు చేయడానికి పఠాన్ చేరు ఎంయల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి వచ్చారు. అక్కడే వున్న కాంగ్రెస్ నాయకులు ఎం యల్ ఏ డౌన్ డౌన్, గో బ్యాక్ ఎం యల్ ఏ అంటూ నిరసన తెలిపారు. విలేకర్లతో వారు మాట్లా డుతూ మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా రాణి అయితే రోజా బాల్ రెడ్డి అని ఎందుకు పెట్టారని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ లో చేరి బి ఆర్ యస్ వాళ్ళ కార్యక్రమంలో పాల్గొవడమేమిటని నీలాదీశారు.

# పంచాయతీలలో గ్రామసభలు

## ఎంపీడీవో ఉమాదేవి

**గుమ్మడిదల, జనవరి 21 సిరి న్యూస్:** గ్రామపంచాయతీలలోగ్రామ సభ ఏర్పాటు చేయడం జరుగుతుం దని గుమ్మడిదల ఎంపీడీవో ఉమా దేవి తెలిపారు. ఈగ్రామ సభలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామసభలకు ప్రత్యేక అధికారులు హాజరవుతారని తెలిపారు. అలాగే లిస్టులో పేరు రానివారు ఎవరైతే ఉన్నారో వారు రేపు అప్లికేషన్ పెట్టుకోవచ్చు అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు అప్లికేషన్ తీసుకో వడం జరుగుతుందని తెలిపారు.ఈ సదవ కాశాన్ని గ్రామస్తులందరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

# శివంపేట్ మండలంలో గ్రామసభలు

**శివంపేట్, జనవరి 21 (సిరి న్యూస్ ):** శివంపేట్ మండలంలోని పలు గ్రామాలలో గ్రామసభలను (పిలుట్ల )ప్రత్యేక అధికారులు నర్సాపూర్ ఆర్డీఓ, శివంపేట్ డిప్యూటీ తాహసిల్దార్ ఏఈఓ లు పంచాయతీ కార్యదర్శులు మాజీ సర్పంచులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు సమక్షంలో గ్రామసభలను నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం జనవరి 26 నుండి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల పలు అంశాలపై కొత్త రేషన్ కార్డుల గురించి, ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు వచ్చినటువంటి కుటుంబాల గురించి క్లుప్తంగా వివరించి పతకాలు అమలు కొరకై ప్రజల నుండి అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ .గుల్లయ్య గారి రాములు. బండారి కిష్టయ్య .కమ్మరి సురేష్. గాండ్ల ఆంజనేయులు. మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు. కమ్మరి సురేష్. చింత స్వామి . బొంది శ్రీనివాస్ గౌడ్. బుర్ర మురళి గౌడ్. సంద్ర లక్ష్మయ్య. కుమ్మరి నాగరాజు. పిల్లి మధు . కానుకుంట నర్సింలు.తదితరులు గ్రామ పెద్దలు పాల్గొని గ్రామ సభ విజయవంతం చేయడం జరిగింది.

# రసాభాసగా మారిన ప్రజా పాలన గ్రామసభలు



**రామాయంపేట, జనవరి 21 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగు పథకాలలొ భాగంగా రైతుభరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల గ్రామ సభలు ప్రతి రోజు నాలుగు వార్డుల చొప్పున నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రజనీ కుమారి. పురపాలక సంఘం కమిషనర్ ఎం.దేవేందర్ లు మాట్లాడుతూ పురపాలక సంఘం రామాయంపేటలో 12 వార్డులు ఉన్నాయని మంగళవారం రోజున పురపాలక సంఘం ఒకటవ, రెండవ,మూడవ, నాలుగవ వార్డులతో పాటు శివయ్య తుని దంతేపల్లి. గ్రామాలలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించామన్నారు. కోమటిపల్లి గ్రామంలో గ్రామ సభకు వచ్చిన వారి పేర్లు రాలేకపోవడంతో గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేసే 6 గ్యారంటీలలో భాగంగా మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో అధికారులు నాలుగు రకాల పథకాల లబ్ధిదారుల పేర్లు చదవడంతో గ్రామంలో ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇండ్లు మరియు రేషన్ కార్డు కూడా ఉన్నవారికి వచ్చాయంటూ అలాగే ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా కూడా మొత్తానికి భూమిలేని నిరుపేదలకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రజని కుమారి ఆర్ఐ గౌస్ఉద్దీన్ పురపాలక కమిషనర్ ఎం.దేవేందర్,చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు వార్డు కౌన్సిలర్లు వ్యవసాయ అధికారులు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.